ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:22.04.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ అని కె.టీ రామారావు అభివర్ణించారు.

2. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్ రావు ఈరోజు హైదరాబాద్ లో కన్నుముశారు. పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.

3. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మె దృష్ట్యా హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో రైల్ సర్వీసులను పెంచింది.

4. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుంచి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా యువజన క్రీడా వారోత్సవాలు నిర్వహిస్తారు.

-----------------------------

**KTR**

కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టీ రామారావు అభివర్ణించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని చట్టాలను అతిక్రమిస్తే న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుంటుందని ఈ తీర్పుతో రుజువైందని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించడంలో

లోపాల కారణంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసిందన్నారు. మొదటి నుంచి అది పీసీసీ నివేదిక అని తాము అంటున్న మాటే రుజువైందని కె.టీ. రామారావు అన్నారు.

**DESK**

------------------------

**KISHAN**

కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జరిగిన అవినీతికి తగినంత సాక్ష్యం ఉన్నప్పటికి న్యాయస్థానంలో రుజువు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చిన అంశాలను గట్టిగా సమర్థించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆ కారుణంగానే గత ప్రభుత్వాన్ని జవాబుదారిగా నిలపలేకపోయారని అన్నారు. మొత్తం మీద భారీ సాగునీటి ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై వచ్చిన ఆరోపణలకు బాధ్యులైనవారిని రక్షించినట్లైందని కిషన్ రెడ్డి తెలిపారు.

**DESK**

-------------------------

**టీపీసీసీ – మహేష్ కుమార్**

కాళేశ్వరం ప్రాజెక్టు విచారణపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను గానీ, దర్యాప్తు తీరును గానీ కోర్టు ఎక్కడా తప్పుపట్టలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులో అవినీతి జరిగిందనేది అక్షర సత్యమని, కేవలం విధానపరమైన నిర్ణయాన్ని మాత్రమే కోర్టు ప్రస్తావించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక కూడా అవినీతిని బలపరుస్తోందని, దోషులు ఎవరైనా సరే శిక్ష తప్పదని మహేశ్ గౌడ్ హెచ్చరించారు.

**పీటీసీ - హైదరాబాద్**

----------------------------------

**NADENDLA**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్ రావు వృద్ధాప్య సమస్యలతో ఆస్వస్థులై ఈరోజు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 90 సంవత్సరాలు చివరిసారిగా చూసేందుకు ఆయన మృతదేహాన్ని జూబ్లీహిల్స్ లోని నివాసంలో ఉంచారు. ఆయన అభిమతాన్ని అనుసరించి రేపు సాయంత్రం 4 గంటలకు పంజాగుట్టలోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

**PTC - HYD**

----------------------------

**CONDOLENSES**

భాస్కర్ రావు మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంతాపం ప్రకటించారు. భాస్కర్ రావు శాసన సభ్యునిగా, ఎంపీగా, మంత్రిగా గణనీయమైన రీతిలో సేవలందించారన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తమ సందేశాల్లో రాష్ట్ర రాజకీయాల్లో నాదేండ్ల చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కొంతకాలం బీజేపీలో కూడా పని చేశారని పేర్కొన్నారు.

**DESK**

--------------------------------

**CM-TRIBUTES**

పెహల్గాం ఉగ్రదాడి జరిగి ఏడాది అయిన సందర్భంగా ఘటనలో అమరులైనవారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అలాంటి చర్యలు దేశ సమైక్యతకు విఘాతం కలిగించేవేనని తెలిపారు. అసువులు బాసిన సైనికుల త్యాగాల రుణం తీరేది కాదని, ఉగ్రవాదుల కుట్రలు దేశాన్ని అస్థిరపరచజాలవని తెలిపారు. బాధిత కుటుంబాలకు ధైర్యం

చెబుతూ ముఖ్యమంత్రి ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతమొందించే విషయంలో మన దేశం దృఢసంకల్పంతో ఉందని వివరించారు.

**DESK**

------------------------------

**మంత్రి అడ్లూరి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ లోని గురుకుల పాఠశాలను కలెక్టర్ బి సత్యప్రసాద్ తో  కలిసి మంత్రి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.....

**బైట్ - అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**పీటీసీ - జగిత్యాల**

---------------------------------

**ఆర్టీసీ సమ్మె**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో ఈరోజు తెల్లవారు జామునుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లోనే ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.  సమస్యలు పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

**డెస్క్**

------------------------------

**PONNAM – STRICK**

ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించాలని మంత్రి పొన్నమ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రోజు 40 లక్షల మంది మహిళలు సహా 65 లక్షల మంది ప్రయాణికుల అవసరాలు తీరుస్తున్న ఆర్టీసీని స్తంభింప చేయరాదని కోరారు. 32 డిమాండ్లలో 29 డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు వంటి సాంకేతిక అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇటీవలే 280 కోట్ల మేర బాండు పరిష్కారాలు, 1934 కారుణ్య నియామకాలు వంటి సంక్షేం చర్యలు తీసుకున్నామని పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**DESK**

----------------------------

**METRO**

ఆర్టీసీ సమ్మె వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైలు తన సేవలను గరిష్ట స్థాయికి పెంచింది. ఇంతకుముందు రద్దీ వేళల్లో నడిపిన స్థాయిలో రోజంతా 56 మెట్రో రైళ్లను నడుపుతున్నట్లు వివరించింది. మియాపూర్-ఎల్బీనగర్ కారిడా లో ప్రతి నాలుగు నిమిషాలకో రైలు, నాగోల్-రాయదుర్గ్ కారిడార్ లో ప్రతి 3 నిమిషాల 40 సెకండ్లకో రైలు నడుపుతన్నట్లు మెట్రో రైలు సంస్థ వివరించింది. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రాత్రి 11 గంటల వరకు మెట్రో రైల్లు నడుస్తాయని తెలిపింది.

**DESK**

----------------------------------

**విప్ ఆది శ్రీనివాస్**

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తిలో 90 మంది

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

------------------------------

**RAJANNA SIRICILLA**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకే వివిధ రకాలైన ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు.

**బైట్ – కలెక్టర్ గరిమా అగర్వాల్**

**PTC-RS**

--------------------------

**యువజన క్రీడ వారోత్సవాలు**

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా  మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడా వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడోత్సవాల గోడ పత్రికను ఈరోజు మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు చేరడం, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజాపాలన ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**MSV**

-------------------------------

**మంత్రి వివేక్**

కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ రోజు గిగ్ వర్కర్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 5 లక్షల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. రాహుల్ గాంధీ విజన్ స్ఫూర్తితో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా అన్నారు.

**DESK**

------------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 22nd APRIL, 2026**

**MSV:BL (Released at 15:49)**

**PAGE NO: 01**

**<u>KTR:</u> BRS Working President K.T. Rama Rao described the High Court's verdict on the Kaleshwaram project as a significant setback for Chief Minister Revanth Reddy and the Congress government. He stated that the ruling proves the judiciary will intervene whenever the Constitution and laws are bypassed for political vendettas. Highlighting that the court prohibited any action based on the Justice P.C. Ghose Commission's report due to procedural lapses, KTR remarked that their long-standing claim of the commission acting like a "PCC report" has been vindicated. He emphasized that the court's observation regarding the violation of natural justice principles exposes the government's attempt to misuse administrative systems for political gain, effectively halting their alleged conspiracies. DESK 11**

**<u>KISHAN:</u> Union Minister G. Kishan Reddy issued a press statement asserting that the Telangana High Court's verdict on the Kaleshwaram project exposes the failures of the Congress government. He criticized Chief Minister Revanth Reddy for failing to legally present sufficient evidence of corruption before the court despite the existence of substantial proof. The Minister remarked that the government's inability to effectively back the Justice P.C. Ghose Commission's findings reflects a systematic failure to hold the previous administration accountable, ultimately**

**shielding those responsible for the alleged irregularities in the massive irrigation project. DESK 9**

**<u>CM-TRIBUTES:</u> Chief Minister A. Revanth Reddy paid heartfelt tributes to the martyrs on the first anniversary of the Pahalgam terror attack, asserting that such acts cannot weaken national unity. He emphasized that the sacrifices of the fallen soldiers remain a sacred debt and that terrorist conspiracies are destined to fail against a resilient nation. Expressing solidarity with the bereaved families, he reaffirmed India's unwavering resolve to defeat all forms of terrorism. DESK 6**

**<u>NALGONDA:</u> Nalgonda District Collector B. Chandrashekhar conducted a surprise inspection of the Minority Girls' Residential School and College in Ramnagar on Wednesday. As part of the state government's 99-day action plan, he reviewed facilities and hygiene. He instructed officials to complete all major and minor repairs and discard expired food supplies before the schools reopen after the summer vacation. PTC/NLG 6**



**<u>NADENDLA:</u> Former Andhra Pradesh Chief Minister Nadendla Bhaskara Rao passed away at the age of 90 on Wednesday, April 22, 2026, while undergoing treatment for age-related ailments at Continental Hospitals. His mortal remains will be kept at his Jubilee Hills residence for family, friends, and admirers to pay their final respects. In accordance with his final wishes, the family has scheduled the funeral for Thursday, April 23, 2026, at 4:00 PM at the Hindu Crematorium in Punjagutta, Hyderabad. PTC/HYD 7**

**<u>CONDOLENCES:</u> Political leaders across Telangana expressed deep condolences over the passing of former Andhra Pradesh Chief Minister Nadendla Bhaskara Rao. Chief Minister Revanth Reddy,**

**Deputy CM Bhatti Vikramarka, and TPCC President Mahesh Kumar Goud honored his extensive career as an MLA, MP, and Minister, acknowledging his significant contributions to public service. Union Ministers Kishan Reddy, Bandi Sanjay and BJP State President N. Ramchander Rao also paid tribute, highlighting his invaluable role in the state's political history and his later service within the BJP. All leaders extended their heartfelt sympathies to the bereaved family, praying for his soul to rest in peace. DESK 9**

**PONNAM-STRIKE: Minister Ponnam Prabhakar urged RTC employees to withdraw their strike, emphasizing the corporation's role as a lifeline for 65 lakh daily commuters, including 40 lakh women. He stated that the government has already agreed to 29 of the 32 demands and is open to resolving technical issues like mergers and unions. Criticizing the opposition for allegedly inciting workers to sabotage the Mahalakshmi scheme, he highlighted recent welfare measures, including ₹280 crore in bond settlements and 1,134 compassionate appointments. The Minister reaffirmed the government's commitment to RTC’s survival, promising financial support and better working conditions while ensuring no jobs are lost. DESK 9**

**METRO: In response to the TGRTC strike causing significant commuter distress, Hyderabad Metro Rail has increased its service frequency to maximum capacity. To support daily travelers, HMRL and L&TMRHL decided to operate all 56 trains throughout the day rather than just during peak hours. On the Miyapur–LB Nagar corridor, trains will run every 4 minutes and 20 seconds, while the Nagole–Raidurg corridor will see frequencies of 3 minutes and 40 seconds. Additionally, authorities are considering extending the last train services beyond 11:00 PM to further minimize public inconvenience. DESK 8**

**RAJANNA SIRCILLA: Rajanna Sircilla District Collector Garima Agrawal emphasized that talent competitions are organized to uncover the innate creativity of students. Speaking at the TGSWRS PM Shri School in Baddenapalli during Welfare Week, she distributed prizes to winners of various contests and highlighted government initiatives like increased diet and cosmetic charges. She noted that sanitation drives were conducted across residential schools and promised to submit repair proposals to the government. (Byte) Encouraging students to look beyond textbooks, she urged them to read newspapers, excel in sports, and avoid wasting time on social media to achieve higher goals in life. PTC/RS 10**

**AZHARUDDIN: Telangana Minority Welfare Minister Mohammad Azharuddin chaired a high-level review meeting to finalize extensive arrangements for Hajj 2026, ensuring world-class facilities for approximately 10,000 pilgrims flying from Hyderabad. Scheduled from May 4 to May 21, charter flights via Flynas will transport devotees, with return journeys commencing in June. The Minister directed officials to prioritize the welfare of elderly and women pilgrims, streamlining documentation, medical camps, and transport. Emphasizing inter-departmental coordination between the police, GHMC, and health sectors, the Minister reaffirmed his commitment to providing a seamless and spiritually fulfilling experience for all pilgrims during their sacred journey DESK 10**

**ELECTIONS: Assembly elections are set to take place tomorrow in Tamil Nadu and West Bengal. In Tamil Nadu, voting will occur in a single phase across all 234 constituencies, with an electorate of over five crore 73 lakh voters. Simultaneously, West Bengal will conduct polling for 152 seats spanning 16 districts, featuring 1,478 candidates in the fray. Following tomorrow's exercise, West Bengal will move toward its second phase of polling scheduled for next Wednesday. Election authorities have made extensive arrangements to ensure a smooth voting process for the millions of citizens participating in these crucial state elections. NSD 8**

**PADDY:** **Government Whip and Alair MLA Beerla Ilaiah inaugurated paddy procurement centers in Peddathanda, Pallepahad, and Madapur villages today. He assured farmers that the government is committed to purchasing every grain at a fair price and has provided necessary facilities at the centers. He further directed officials to ensure transparency in moisture checks and weighing while urging farmers to avoid middlemen. PTC/YB 6**

**PM:** **Prime Minister Narendra Modi urged civil servants to align their efforts toward building a developed India, emphasizing that continuous learning is essential in an era of rapid technological change. In a letter following the Karmayogi Sadhana Saptah, he noted that upskilling is no longer optional but necessary to meet global expectations and stay ahead of the curve. He encouraged officials to embrace lifelong learning through platforms like iGOT Karmayogi, ensuring that the government's work culture remains innovative and responsive to the challenges and opportunities of the 21st century. NSD 8**

**ADLURI:** **Social Welfare Minister Adluri Laxman Kumar stated that government reforms are significantly boosting parental confidence in public education, as evidenced by the rising enrollment in residential and state schools. During a visit to a gurukul in Jagtial district with Collector B. Satyaprasad, he highlighted Chief Minister Revanth Reddy's vision of providing corporate-level education to the poor. The Minister announced the establishment of Young India Integrated Schools and advanced**

**technology centers, adding that nutritious breakfast services and enhanced hostel facilities will be prioritized starting next academic year. PTC/JGL8**

**ADI SRINIVAS: Government Whip and Vemulawada MLA Adi Srinivas stated that development and welfare are the two priorities of the state government. While distributing Kalyana Lakshmi and Shaadi Mubarak checks to 90 beneficiaries in Chandurthi, he highlighted ongoing irrigation projects, including canal works for Ashireddypalle and the ₹250 crore sanctioned for the Suramma tank. He reaffirmed Chief Minister Revanth Reddy's commitment to the welfare of all communities and efficient grain procurement. PTC/RS 7**



**VIVEK: Labour and Mines Minister Dr. G. Vivek Venkatswamy distributed ex-gratia cheques of ₹5 lakh each from the Chief Minister's Relief Fund to the families of deceased gig workers. He stated that the Telangana government remains committed to their welfare, inspired by Rahul Gandhi's vision. Highlighting the recently passed Gig Workers Welfare Act, the Minister assured the bereaved families of the state's firm support during his address at the Secretariat. DESK 7**

**PUSHKARALU: Endowments Principal Secretary Shailaja Ramaiyer and senior officials called on Governor Shiv Pratap Shukla to invite him to the Saraswati Anthya Pushkaralu starting May 21. They presented detailed plans for the event and the upcoming 2027 Godavari Pushkaralu, focusing on crowd management and devotee facilities. Additionally, Achampet MLA Dr. Vamsi Krishna and MCEME Commandant Lt Gen Neeraj Varshney met the Governor to discuss regional issues and institutional initiatives. DESK 7**

**<u>HEADLINES</u>**

**1. KTR Labels High Court's Kaleshwaram Verdict a Major Blow to CM Revanth Reddy and Congress**

**2. Former United Andhra Pradesh CM Nadendla Bhaskara Rao Passes Away at 90 in Hyderabad. Political Leaders Mourn Demise of Veteran Leader.**

**3. Minister Ponnam Prabhakar Urges RTC Workers to End Strike; Hyderabad Metro Boosts Frequency**

**4. Tamil Nadu and West Bengal Set for Crucial Assembly Elections Tomorrow.**

**<u>ORDER</u>**

**KTR – KISHAN- NADENDLA – CONDOLENCES –- CM TRIBUTES – ADLURI**

**<u>BREAK</u>**

**PONNAM STRIKE – METRO – ELECTION – ADI SRINIVAS – VIVEK - RAJANNA SIRCILLA - AZHARUDDIN –PADDY - NALGONDA- PUSHARALLU - PM - OTHER ITEMS IF ANY…**